క్లుప్తంగా

నూతన కార్యవర్గం ఎన్నిక



బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలో మహిళా సమాఖ్య నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా ద్యావర శెట్టి లలిత, ఉపాధ్యక్షురాలిగా నేర సరిత, కోశాధికారిగా అమీనాబేగం, కార్యదర్శిగా భూలక్ష్మి, సంయుక్త కార్యదర్శిగా వెంకవ్వ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం..

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని పెద్దబజార్ ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా బోండ్ల సంతోష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘ సభ్యులు సంతోష్‌ను సన్మానించారు.

పాఠశాలకు బీరువా అందజేత



మాక్లూర్: మండలంలోని అడవి మామిడిపల్లికి చెందిన పాటేవార్ రాజు తన తల్లి జ్ఞాపకార్థంగా స్థానిక అంగన్‌వాడీ సెంటర్‌కు బీరువాను ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

బాధితులకు ఫోన్లు..



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పీఎస్ పరిధిలో పోగొట్టుకున్న ఫోన్లను బాధితులకు ఆదివారం అందించినట్లు ఎస్‌హెచ్‌వో సత్యనారాయణగౌడ్ తెలిపారు. ఫోన్లను సీఈ ఐఆర్ పోర్టల్ ద్వారా సేకరించి బాధితులకు అందించినట్లు ఎస్‌హెచ్‌వో పేర్కొన్నారు.

ప్రతిభా పురస్కారాలు..

బాల్కొండ: ముప్కాల్ మండలం రెంజర్లలో విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ ముప్కాల్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రతిభా పురస్కారాలను అందజేశారు. కార్యక్రమానికి ముప్కాల్ ఏఎస్సై సురేశ్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదవాలని సూచించారు. లయన్స్ క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

సన్మానం

వేల్పూర్: మండల యూత్ కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన వెంకటేశ్‌గౌడ్‌ను రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకెట అన్వేష్‌రెడ్డి వేల్పూర్‌లో సన్మానించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

బోధన్: సాలూర మండలంలోని ఖాజాపూర్‌లో ఆదివారం ఖాజాపూర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమలో చిద్రపు సురేశ్, బస్వంత్‌రావు, మధుకర్, నితిన్, విఠల్ సోన్‌కాంబ్లే, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్మూర్: మున్సిపల్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న కమిషనర్ రాజు



ఆర్మూర్: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..



మాక్లూర్ తహసీల్ కార్యాలయంలో..



రుద్రూర్ మండల సమీకృత కార్యాలయంలో..

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

- ఘనంగా గణతంత్ర దినోత్సవాలు
- స్ఫూర్తిని రగిలించిన దేశభక్తి గీతాలు

సాక్షి నెట్‌వర్క్: గణతంత్ర దినోత్సవాలు అంబరాన్నంటాయి. మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. దేశభక్తి గీతాలు జాతీయ స్ఫూర్తిని రగిలించాయి. ఆదివారం ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో 76వ గణతంత్ర దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో, పలు స్వచ్ఛంద సంస్థల్లో, రాజకీయ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. బోధన్‌లో ఉత్తమ విధులు నిర్వహించిన ఉద్యోగులు, సిబ్బందిని సబ్ కలెక్టర్ వికాస్‌మహతో సన్మానించి నగదు బహుమతి, జ్ఞాపికలను అందజేశారు.



బోధన్ కోర్టులో జెండావిష్కరణ చేస్తున్న న్యాయమూర్తి రవికుమార్



కమ్మర్‌పల్లి ఎంపీడీవో కార్యాలయంలో..



ఎడపల్లి: తహసీల్ కార్యాలయంలో..



వర్ని మండల కేంద్రంలో..



మెండోరాలో..



నవీపేటలోని తహసీల్ కార్యాలయంలో..



నందిపేట్‌లో..



కోటగిరి తహసీల్ కార్యాలయంలో..



బోధన్ మున్సిపల్ కార్యాలయంలో..



వేల్పూర్‌లో..



డొంకేశ్వర్: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..



మెండోరా మండల కేంద్రంలో..



సాలూర తహసీల్ కార్యాలయంలో..



బోధన్‌లో..



ఆలూర్‌లో..



బాల్కొండ మండల కేంద్రంలో..



డొంకేశ్వర్: రజక సంఘం ఆధ్వర్యంలో..



బోధన్‌లో ఉత్తమ ఉద్యోగులను సన్మానిస్తున్న సబ్‌కలెక్టర్



రాజారాంనగర్ ప్రైమరీ పాఠశాలలో..

అందరి సహకారంతోనే అభివృద్ధి



మున్సిపల్ చైర్‌పర్సన్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి

- మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య

ఆర్మూర్‌టౌన్: అందరి సహకారంతోనే ఆర్మూర్‌ను అభివృద్ధి చేశామని మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య అన్నారు. మున్సిపల్ కౌన్సిల్ వీడ్కోలు సమావేశం ఆదివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. తమ పదవీ కాలంలో చేసిన పనులను చైర్‌పర్సన్, కౌన్సిలర్లు సమావేశంలో వివరించారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య దంపతులను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి, కౌన్సిలర్లు సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్‌మున్ను, కమిషనర్ రాజు, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కోటగిరిలో ఎమ్మార్పీఎస్ భారీ ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

కోటగిరి: కోటగిరి మండల కేంద్రంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ కార్యాలయాన్ని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ వెంకట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పద్మశ్రీ అవార్డు పొందిన మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించే వెయ్యి గొంతుకలు, లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రమోద్, విద్యాసాగర్, నాగయ్య, సోంపూర్ పోచిరాం, సాయిలు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఉదయం 10.50 గంటలకే ఆస్పత్రికి తాళం



పీహెచ్‌సీ గేటుకు తాళం వేసి ఉన్న దృశ్యం



డొంకేశ్వర్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిపాలన గాడి తప్పింది. ఆదివారం గణతంత్ర వేడుకలు నిర్వహించిన కొద్ది సేపటికే సిబ్బంది ఆస్పత్రికి తాళం వేసి ఇంటికి జారుకున్నారు. ఉదయం 10:50 నిమిషాలకు పీహెచ్‌సీకి తాళం వేయడంతో వైద్య సిబ్బంది పనితీరుపై ప్రజలు విమర్శలు చేస్తున్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1	స్కైయ్ ఫోర్స్(హిందీ)-12.25 6.30, గేమ్ ఛేంజర్(తెలుగు)-3.10, పుష్ప-2(తెలుగు)-9.15
స్క్రీన్-2	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు) - 10.00, 1.00, 4.00, 7.00,10.00
స్క్రీన్-3	డాకు మహారాజు (తెలుగు)- 10.15, 10.10, హత్య(తెలుగు)-1.20, ఐ డెంటిటీ(తెలుగు)-4.25, గాంధీ తాత చెట్టు (తెలుగు)-7.40
స్క్రీన్-4	సంక్రాంతికి వస్తున్నాం - 12.00, 3.00, 6.00, 9.00

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు) - 11.00, 1.30, 4.30, 7.20, 10.00
స్క్రీన్-2	ఐడెంటిటీ(తెలుగు)-10.40, డాకు మహారాజు (తెలుగు)-4.30 10.20, గేమ్ ఛేంజర్(తెలుగు)-7.20
స్క్రీన్-3	స్కైయ్ ఫోర్స్(హిందీ)- 11.00, 1.35, 7.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు) - 10.00, 1.00, 4.00, 7.00, 10.00
స్క్రీన్-2	స్కైయ్ ఫోర్స్(హిందీ)-10.50, 1.35, 7.25, 10.10, డాకు మహారాజు (తెలుగు)- 4.20
స్క్రీన్-3	తొలిమనసు(తెలుగు)-11.05, గాంధీ తాత చెట్టు(తెలుగు)-2.10 8.00, గేమ్ ఛేంజర్(తెలుగు)- 4.40, హత్య (తెలుగు)-10.30
స్క్రీన్-4	డియర్ కృష్ణ(తెలుగు)-11.00 ఐడెంటిటీ (తెలుగు)-1.45 హాంగ్‌కాంగ్ వారియర్స్(తెలుగు)-5.00 డాకు మహారాజు(తెలుగు)-7.20 పుష్ప-02(తెలుగు)-10.25
లలితామహల్	గేమ్ ఛేంజర్ (తెలుగు)
దేవి	డాకు మహారాజు (తెలుగు)
నటరాజ్	స్కైయ్ ఫోర్స్(హిందీ)
విజయ్	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	82,400	వెండి(కిలో)	95,700
22 క్యారెట్స్	76,035		

- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	800

పేదల సంక్షేమమే లక్ష్యం

- గ్రామాల్లో సంక్షేమ పథకాలను ప్రారంభించిన ప్రజాప్రతినిధులు
- లబ్ధిదారులకు మంజూరు పత్రాల అందజేత



ఎడపల్లి: లబ్ధిదారులకు మంజూరు పత్రం అందజేస్తున్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

బోధన్‌రూరల్/ ఎడపల్లి/ నందిపేట్/ డొంకేశ్వర్/ బాల్కొండ/ వేల్పూర్/ మాక్లూర్/ పెర్కిట్/ రుద్రూర్ / కోటగిరి/ పొతంగల్/ బోధన్: పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల జీవితాల్లో వెలుగులు తేవడానికి ప్రభుత్వం పని చేస్తోందని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు అన్నారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో ప్రభుత్వం చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాలను ఆదివారం ప్రారంభించారు. బోధన్ మండలంలోని లంగ్డాపూర్, ఎడపల్లి మండలంలోని జైతాపూర్‌లో ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి పలువురు లబ్ధిదారులకు మంజూరైన రేషన్‌కార్డు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందిస్తామని అన్నారు. అధికారులు అర్హులను గుర్తించి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమాల్లో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుపు గంగాధర్, అదనపు కలెక్టర్ వికాస్ మహతో, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు. నందిపేట్ మండలంలోని మల్లారంలో, డొంకేశ్వర్ మండలంలోని గంగాసముందర్‌లో నాలుగు పథకాలకు సంబంధించిన మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అధికారులు అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి వీడియో సందేశాన్ని డిజిటల్ తెరపై వినిపించారు. బాల్కొండ మండలం జలాల్‌పూర్‌లో డీసీసీ అధ్యక్షుడు, సహకార యూనియన్ లిమిటెడ్ రాష్ట్ర చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, మెండోరా మండలం కొడిచర్లలో వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి, ముప్కాల్ మండలం వేంపల్లిలో పీఏసీఎస్ చైర్మన్ జక్క రాజేశ్వర్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. వేల్పూర్ మండలం పోచంపల్లిలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకెట అన్వేష్‌రెడ్డి, మాక్లూర్ మండలంలోని ముల్లంగి(బి)లో డీసీసీబీ చైర్మన్ రమేశ్‌రెడ్డి, ఆర్మూర్ మండలం కోమన్‌పల్లి, ఆలూర్ మండలం మిర్దాపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఆలూర్ మండలం మిర్దాపల్లిలో 45 మందికి రేషన్ కార్డులు, 132 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 115 మందికి ఇందిరమ్మ ఇళ్లు, 426 మందికి రైతు భరోసా మంజూరు పత్రాలను తహసీల్దార్ రమేశ్ అందజేశారు. రుద్రూర్ మండలం బొప్పాపూర్, కోటగిరి మండలం అడ్కాస్‌పల్లి, పొతంగల్ మండలం సోంపూర్‌లో రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, సాలూర మండలంలోని తగ్గెల్లిలో అధికారులు లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.



వేల్పూర్: పోచంపల్లిలో మాట్లాడుతున్న అన్వేష్‌రెడ్డి



సాలూర మండలం తగ్గెల్లిలో..



డొంకేశ్వర్: గంగాసముందర్‌లో..



బాల్కొండ: జలాల్‌పూర్‌లో..



నందిపేట్: మల్లారంలో..



మాక్లూర్: ముల్లంగి(బి)లో..

అనర్హులకే పథకాలా..



నాగాపూర్‌లో నిరసన తెలుపుతున్న ప్రజలు

కమ్మర్‌పల్లి: ప్రభుత్వం చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాల్లో అర్హులకు కాకుండా అనర్హులకు పథకాలు వర్తింపజేశారంటు కమ్మర్‌పల్లి మండలంలోని నాగాపూర్‌లో గ్రామస్తులు అధికారులపై మండిపడ్డారు. గ్రామంలో ప్రభుత్వం చేపడుతున్న నాలుగు సంక్షేమ పథకాల కార్యక్రమాన్ని మండల ప్రత్యేకాధికారి, డీఆర్డీవో సాయాగౌడ్ ప్రారంభించారు. లబ్ధిదారుల జాబితా చదివి వినిపించడంతో ప్రజల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమైంది. అనర్హుల ఎంపిక చేయడంపై నిరసన వ్యక్తం చేస్తూ కార్యక్రమంలో బైఠాయించారు. కాంగ్రెస్ కార్యకర్తలకే పథకాలు మంజూరు చేశారని ఆరోపించారు. ఈ క్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలకు, ప్రజలకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పథకాలు మంజూరు కాని వారు మరోమారు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.